పత్రికా ప్రకటన - 1

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదిః 09.07.2014

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ప్రజల భాగస్వామ్యంతో హైదరాబాద్ నగరంలో పటిష్ట భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు చెప్పారు. సమాచార సాంకేతిక విజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకొని ప్రపంచంలోని అత్యుత్తమమైన సురక్షిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని సూచించారు.

బుధవారం సచివాలయంలో జిఎంఆర్ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ప్రపంచంలోని వివిధ నగరాలలో ప్రస్తుతం అమలులో వున్న భద్రత వ్యవస్థలపై ఈ సమావేశంలో చర్చించారు. జిఎంఆర్ ప్రతినిధులు సేఫ్ సిటి ప్రాజెక్టును ముఖ్యమంత్రికి వివరించారు. లండన్ తరహా భద్రత వ్యవస్థను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చూపించారు. జిఎంఆర్ ఆధ్వర్యంలో నడుస్తున్న రక్ష సెక్యూరిటీ సర్వీ సెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రాజెక్టును ముఖ్యమంత్రికి వివరించారు. సిసి కెమెరాలు, సెన్సార్లు, అలారమ్ సిస్టంలు, డాటా స్టోరేజి అండ్ వీడియో అనాలటిక్స్ సిస్టమ్స్, కమ్యూనికేషన్ నెట్‌వర్క్, కమాండ్ కంట్రోల్ అండ్ కమ్యూనికేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర వ్యవస్థలపై కూలంకశమైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసిఆర్ మాట్లాడుతూ ప్రపంచంలో వివిధ నగరాలలో ఉన్న భద్రతా వ్యవస్థలను అధ్యయనం చేయటంతో పాటు మన నగరానికి అవసరమైన భద్రత వ్యవస్థను రూపొందించాలని సూచించారు. నగరీకరణతో పాటే ట్రాఫిక్, జనసమ్మర్దం, ఆందోళనలు, మహిళలపై అఘాయిత్యాలు, అసాంఘిక చర్యలలాంటి సమస్యలు అనివార్యంగా పుట్టుకొస్తాయని, వాటి నివారణపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. నగరం మొత్తాన్ని ప్రతి క్షణం వీక్షించేలా నిఘా వ్యవస్థ వుండాలని చెప్పారు. ప్రస్తుతమున్న సిసి కెమెరాలతో నిఘా పెడుతున్నారని దీన్ని మరింత ప్రభావ వంత ంగా తీర్చిదిద్దాలన్నారు. పోలీస్‌లు పెట్టే సిసి కెమెరాలతో పాటు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కాలనీ వాసులు కూడా తమ సంస్థల భద్రత కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటున్నారని వాటిని కూడా పోలీసుల భద్రత వ్యవస్థతో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. దీనికి సంబంధించి త్వరలోనే ఒ సమావేశం కూడా నిర్వహించుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. నేరం జరిగిన వెంటనే చాలా తొందరగా

సమాచారం తెలుసుకోవడం, తెలుసుకున్న సమాచారాన్ని విశ్లేషించుకోవడం, తక్కువ సమయంలోనే స్పందించే వ్యవస్థను అభివృద్ధి చేయడం అంతిమంగా నేరాలను నిరోధించడం లాంటి ప్రక్రియపై జిఎంఆర్ ప్రతినిధులు సవివరమైన ప్రజంటేషన్ ఇచ్చారు. త్రిడి మ్యాపింగ్ తో పాటు వివిధ సాంకేతిక పద్ధతులను కూడా చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నగరంలో భద్రతా వ్యవస్థను, నిఘా పద్దతులను పటిష్టం చేయడానికి సంసిద్దత వ్యక్తం చేశారు.

ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరం త్వరలోనే 4జి కనెక్టివిటి నగరంగా మారుతున్నదని కాబట్టి ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకొని హైదరాబాద్‌ను సురక్షిత నగరంగా తీర్చిదిద్దడానికి ప్రాధాన్యతనిస్తామన్నారు. నగరాన్ని పది జోన్లుగా విభజించి ఎక్కడికక్కడ సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని, అన్ని ప్రాంతాలను పర్యవేక్షించేందుకు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిరంతరం ప్రభావ వంతంగా పనిచేయాలని చెప్పారు. ప్రజలకు రక్షణ కల్పించడం, మహిళల పట్ల అఘాయిత్యాలను అరికట్టడం, నేరగాళ్లను గుర్తించి శిక్షించడం తో పాటు ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నియంత్రణ, తొక్కిసలాట నివారణకు కూడా ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. పోలీస్ పరంగా జరిగే కార్యక్రమాలతో పాటు జిహెచ్ఎంసి, ఎంఎంటిఎస్, ఆర్టీసి లాంటి సంస్థలు కూడా తమ భద్రతా వ్యవస్థలను పటిష్ట పరుచుకున్నాయని, ఎక్కడికక్కడ సిసి కెమోరాలు వాడుతున్నారని, వాటిని పోలీస్ వ్యవస్థతో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

హైదరాబాద్‌లోని అంతర్జాతీయ విమనాశ్రయాన్ని మరింత అభివృద్ధి చేసే ప్రతిపాదనలను కూడా ముఖ్యమంత్రికి వివరించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, సిఎంఒ ముఖ్య కార్యదర్శి నర్సింగ్ రావు, ముఖ్య కార్యదర్శి అజయ్ మిశ్రా, అదనపు కార్యదర్శి స్మితా సబర్వాల్, హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమీషనర్లు మహేందర్ రెడ్డి, సివి.ఆనంద్, జిఎంఆర్ బిజినెస్ చైర్మన్ బివిఎన్ రావ్, జిఎంఆర్ ప్రెసిడెంట్ సి.ప్రసన్న, యుకె కన్సల్టెంట్ డాన్ రాండల్, రక్ష సిఇఒ సివి.రావ్, ఎయిర్ పోర్టు సిఇఒ ఎస్‌జికె కిశోర్ పాల్గొన్నారు.

---